ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం : వామపక్షాలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : ప్రజా సమస్యలు పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని, బిజెపి ప్రభుత్వాన్ని ఉద్య మాల ద్వారానే ప్రజలు గద్దెదించాలని వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త ప్రచార భేరిలో భాగంగా 8వ రోజు నగరంలో పెద్దరెల్లివీధి, మండలవీధి, రాయ్ నగర్ కాలనీలలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ, గ్రూప్ మీటింగ్‌లు జరిగాయి. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.కృష్ణమూర్తి, సిపిఐ, సిపిఎం నగర కార్యదర్శులు డోల శంకరావు, టి.తిరుపతిరావులు మాట్లాడుతూ 75 సంవత్సరాల క్రితం మహనీయుడు అంబేద్కర్ నేతృత్వంలో రాసుకున్న మన రాజ్యాంగానికి తూట్లు పొడిచేవిధంగా ప్రస్తుత మోడీ ప్రభుత్వం తయార య్యిందని ఆందోళన వ్యక్తం చేశారు. దళితుల కోసం కోసం కేటాయించబడ్డ చట్టాలన్ని తుంగలో తొక్కు తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం వచ్చాక పారిశుధ్య కార్మికుల జీవితాలు పెనం మీద నుండి పొయ్యిలోకి పడ్డ చందంగా మారింద ని ఆవేదన వ్యక్తంచేశారు. దళితులు, గిరిజనులకు కేటాయించిన నిధులను వేరేగా దారిమళ్లించి, కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నా రని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఉన్న సఫాయి కర్మచారి (పారిశుధ్య కార్మికులు)కు మోడీ ప్రభుత్వం మొండి చెయ్యి చూపిందని దుయ్యబట్టారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే దళితుల్ని, ఆదివాసులని సమీకరించి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వామపక్ష నాయకులు సిహెచ్.గోవిందరావు, వెంకట్రావు పాణిగ్రహి, ఏ.సత్యనారా యణ, ఎస్.శ్రీనివాసులు, వి.ప్రభావతి, శ్రీదేవిపానిగ్రహి, బి.సింహాచలం, పుణ్యవతి, లక్ష్మీ, రాములమ్మ, కాంచన, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించకుంటే దేశ భవిష్యత్ శూన్యం : పొందూరులో సీపీఐ ఇంటింటా ప్రచారం

పొందూరులో : ప్రభుత్వ రంగ సంస్థలు, ఆస్తులు కారు చౌకగా అమ్మి అంబానీ, ఆదాని అడుగులకు మడుగులు ఒత్తుతూ సేవ చేస్తున్న బీజేపీ మోడీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి పిలుపునిచ్చారు. పొందూరు మండల కేంద్రంలో శుక్రవారం సీపీఐ - సీపీఎం పార్టీల జాతీయ కమిటీ పిలుపు మేరకు "బీజేపీని ఓడించండి - దేశాన్ని కాపాడండి" కరపత్రాలు ఇంటింటా పంచుతూ చైతన్య కార్యక్రమం నిర్వహించారు. దేశ ప్రజలు రక్త మాంసాలు ధార బోసి సృష్టించిన దేశ సంపదను మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా దారబోస్తుందని అన్నారు. లక్షన్నర కోట్లు ఆదాయం ఉన్న ఆధాని మోడీ ప్రధానిగా ఉన్న తొమ్మిదేళ్ళ పాలనలో పన్నెండు లక్షల కోట్లకు పెరిగిందని అన్నారు. ప్రైవేటీకరణ చేసి రిజర్వేషన్లు అమలు కాకుండా ఉండేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు.బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వివరిస్తుండగా ప్రజల నుండి విశేష స్పందన కనిపించింది. వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం,ప్రభుత్వ రంగ ప్రైవేటు ద్వారా దేశాన్ని తాకట్టు పెట్టే విధంగా మోడీ పాలన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం నాయకులు రాంబల్లి సత్యన్నారాయణ, ఏ.ఐ.టి.యు.సి. జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు, పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని అదానీకి అమ్మేస్తున్న మోడీ పాలనను సాగనంపాలి

- వామపక్ష నాయకులు నారాయణ స్వామి, లక్ష్మీనారాయణ

సోంపేటలో : అర్ ఎస్ ఎస్ బావ జాలంతో దేశాన్ని కాషాయ మయం చెయ్యాలని చూస్తూ రాజ్యాంగ హక్కులను కలారాస్తూ దేశాన్ని అదానీ కి అమ్మేస్తున్న మోడీ పాలనను సాగనంపాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ సీపీఐ ఇన్‌చార్జి ఎస్. నారాయణస్వామి, సీపీఎం మండల కార్యదర్శి కె. లక్ష్మి నారాయణ లు పిలుపునిచ్చారు. వామపక్షాల అధ్వర్యంలో చేపడుతున్న ప్రచార భేరి కార్యక్రమం లో భాగంగా శుక్రవారం బారువ లో సీపీఐ, సీపీఎం శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ అధికారం లోకి వచ్చి 9 ఏళ్ళ అవుతున్నప్పటికీ ఇచ్చిన ఒక్క హామీ నీ కూడా అమలు చేయకుండా కార్పొరేట్ శక్తులకు దేశ సంపద కట్టబెట్టడ మే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. దేశం లో అభివృద్ధి కుంటుపడిందని, కాషాయ మూకలదాడులు అధికం అయ్యాయని, మతాలు, కులాల మధ్య చిచ్చు రేపి బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందన్నారు. విభజన హామీలను అమలు చేయకుండా ఏపీ కి తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ అన్ని రంగాలు కూడా అదానీ లాంటి కార్పొరేట్ శక్తుల చేతుల్లో ఉండేలా చట్టాలను సవరణ చేస్తుందన్నారు. మోడీ పాలనలో దేశం తిరోగమనం దిశగా పయనిస్తుందని, బీజేపీ పాలన ను సాగ నంపక పోతే భవిష్యత్ తరాలకు పెను ప్రమాదం అన్నారు. మోడీ ని గద్దె దించే వరకూ వామపక్షాల పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ కంచిలి మండల కార్యదర్శి జాజి మొగ్గల తరణి, సోంపేట జట్టు కలాసీ సంఘం నాయకులు జి. రఘు, యుగంధర్, చిరంజీవులు, ఐ. లోకనాథం, వామపక్ష, ప్రజా సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు సంక్షేమం... అడుగడుగునా సంతోషం : ఎమ్మెల్సీ దువ్వాడ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: రాష్ట్రంలో నాలుగేళ్ళ జగనన్న పాలన గడపగడపకు సంక్షేమం.. ఇంటింటా ఆనందం అన్నట్లుగా సాగు తుందని, అందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఆయన శుక్రవారం మండలం కిష్టుపురం పంచాయతీ కిష్టుపురం గ్రామంలో సర్పంచ్ బొడ్డు వెంకటరమణ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో దువ్వాడ పాల్గొని మహిళలతో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అధికారులు, సచివాలయ ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్సీ ఇంటింటికి తిరిగారు. గత నాలుగేళ్ళలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని తెలియజేస్తూ లబ్ధిపత్రాలను అందజేశారు. మహిళల నుంచి వేశేష స్పందన లభించింది. ఈసందర్భంగా దువ్వాడ మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్నారు. కుల, మత, రాజకీయాలకతీ తంగా సంక్షేమ పథకాలను అమలు చేయడమే కాకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల సచివాలయ కన్వీనర్ల ఇన్‌చార్జీ గద్దవలస నాగభూషణరావు, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, మండల పరిషత్ ఉపాధ్యాక్షులు దుక్క రోజారామక్రిష్ణ, మండల కో-ఆప్షన్ మెంబర్ షేక్ రాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గృహసారదులు, వాలంటీర్లు, సచివా లయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ చికిత్స కిట్లను డా.సలాన శరత్ కుమార్ అందజేత

విశాలాంధ్ర-పాతపట్నం : ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద శుక్రవారం శ్రీరామ డెంటల్ క్లినిక్ అధినేత డాక్టర్ సలాన శరత్ కుమార్ సహకారంతో ఆర్టీసీ బస్సులలో ఉంచేందుకు శ్రీకాకుళం ఆర్టీసీ డిపో 2 మేనేజర్ శర్మకు సుమారు 100 ప్రథమ చికిత్స కిట్లను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సలాన శరత్ కుమార్ మాట్లాడుతూ ప్రయాణికులకు అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఆర్టీసీ డిపో 2 మేనేజర్ శర్మ, స్థానిక వైస్సార్సీపీ నాయకులు బి.నారాయణమూర్తి, ఆర్టీసీ కండక్టర్‌లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీదే విజయం

ఇదేమిఖర్మ కార్యక్రమంలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చిన టీడీపీకి ఓటు వేయటానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ అన్నారు. ఆయన శుక్రవారం మండలంలో గల దంత పంచాయతీలో ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమం మండల పార్టీ నాయకలు, కార్యకర్తలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామాలలో పర్యటించి వైకాపా పాలనలో నిత్యఅవసర సరుకులు నుంచి గ్యాస్, కరెంట్, బస్సుచార్జీలుతో పాటు అన్ని వాటిలపై అధిక ధరలు పెంచారని వాటిని తగ్గించాలంటే రాష్ట్రంలో మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్, టెక్కలి నియోజకవర్గ పార్టీ మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజసత్యన్నారాయణ, టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, పూజారి శైలజ, దేవాది సింహాద్రమ్మ, బాడాన రమణమ్మ, గొండు లక్ష్మణరావు, నంబాళ శ్రీనివాసరావు, కోరాడ గోవిందరావు, మక్క లక్ష్మణరావు , ఎస్. రాంకుమార్, చిన్న గోవింద, జోయిన సత్యశ్రీనివాస్, తంగుడు సునీల్, హనుమంతు అప్పలరాజు, దుంపల నర్సింహమూర్తి, దుప్పల జయరాం, దుంపల జగన్నాథరావు, కింజరాపు యువసేన, కోట సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అబ్బురపర్చిన గణిత దశావధానం

విశాలాంధ్ర-సోంపేట : మండలం బారువలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో వాడపాలెంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం యొక్క ప్రత్యేక శిబిరంలో శుక్రవారం కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన గణిత అవధాని మద్దు తిరుపతిరావుచే నిర్వహించిన గణిత దశావధానం కార్యక్రమం ఆద్యంతం అబ్బురపర్చింది. డిగ్రీ విద్యార్థులు జీవన్‌కుమార్, సంధ్య, నవ్య, విక్రమ్, ప్రణవి, శివాని, కావ్య తదితరులు వివిధ అంశాలపై అడిగిన ప్రశ్నలకు క్షణాల్లో సమాధానాలు చెప్పి అందరినీ మంత్ర ముగ్ధులను చేశారు. సమాధానాలు చెబుతూ చివరిలో అవధాని చేసిన ధారణ అమోఘమని ప్రిన్సిపాల్ డాక్టర్ సలీంభాషా అన్నారు. ఈ సందర్భంగా గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చరవాణి వచ్చిన తర్వాత దానిపైన ఆధారపడి తమ జ్ఞాపకశక్తిని కోల్పోతున్నారని అన్నారు. ఈ

గ్రామదేవత ఉత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం

విశాలాంధ్ర-పాతపట్నం : గ్రామ దేవత ఉత్సవాలను ఏడో ఏట జరగాల్సిన పండగలను కరోనా కారణంగా తొమ్మిదేళ్ల తరువాత శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి గ్రామ పండగలు మే 21 నుంచి 30వ తేదీ వరకు తొమ్మిది రోజులు పాటు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ పండగలకు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రముఖులు శ్రీకాకుళం జిల్లా ఎస్పీ జిఆర్ రాధిక, అడిషనల్ ఎస్పీ టీ పి విటలేశ్వరరావు, శ్రీకాకుళం జిల్లా పరిషత్ సీఈవో, శ్రీకాకుళం జిల్లా అర్డబ్లుఎస్ ఎస్ఈ, ఎస్ ఎలక్ట్రికల్ దైవ ప్రసాద్‌ను కలిసి అమ్మవారి పండుగల ఆహ్వానపత్రిక ను కమిటీ సభ్యులు అందిస్తూ అమ్మవారి దర్శనానికి రావాల్సిందిగా కోరారు.

భగీరథపురంలో నీలగిరి జీడి తోటలు దగ్ధం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలంలోని భగీరథపురంలో శుక్రవారం సంభవించిన అగ్ని ప్రమాదంలో సుమారు 60 ఎకరాల నీలగిరి, జీడి తోటలో దగ్ధమయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 11:30 గంటల సమయంలో తోటలో ఒక్కసారిగా మంటలు చెలరేగి భారీ నష్టం సంభవించింది. సాదు మల్లేష్, గొలివి లక్ష్మయ్య, నక్క రమణ, తంగి భాగ్యం సకలా భక్తుల వెంకటరావు, మైలపల్లి రాముడు, తంగి తవిటి నాయుడు తదితర 28 మంది రైతులకు చెందిన తోటలకు నష్టం జరిగింది. సమాచారం తెలిసిన వెంటనే శ్రీకాకుళం అగ్నిమాపక శకటం సంఘటన స్థలానికి చేరుకున్నప్పటికీ మంటలను అదుపు చేయడానికి ఇబ్బంది కలిగింది. సముద్ర తీరం కావడంతో గాలులు విపరీతంగా ఉండడంతో మంటలు అదుపు చేయడానికి చాలా సమయం పట్టింది. ప్రమాదానికి గల కారణాలు స్పష్టంగా తెలియ రాలేదు. ఆస్తి నష్టం సుమారు 40 లక్షల రూపాయలు ఉంటుందని రైతులు చెబుతున్నారు. తహసిల్దార్ టీ సత్యనారాయణ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. తమను ఆదుకోవాలని బాదిత రైతులు కోరుతున్నారు.

నాటి వైఎస్ఆర్, నేటి జగన్ పాలనలోనే అభివృద్ధి

నరసన్నపేట నియోజకవర్గంలో రోడ్లకు రూ.100కోట్లు ఖర్చు

విశాలాంధ్ర-నరసన్నపేట : దివంగత ముఖ్యమంత్రి, డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హాయం లోను, ప్రస్తుత ముఖ్యమంత్రి, వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి హాయాంలో జరుగుతున్న అభివృద్ధి పనులను తనదిగా చూపించుకోవటం కోసం టిడిపి నేతలు ఈమధ్య కొత్త వ్యూహాలతో దిగజారుడు రాజకీయా లు చేస్తున్నారని, జిల్లా వైసిపి అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఇందులో భాగమే సెల్ఫీ చాలెంజ్ అంటూ సోషల్ మీడియాలో టిడిపి నాయకులు హడావిడి చేయటంపై శుక్రవారం కృష్ణదాస్ స్పందించి విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో శాశ్వతమైన అభివృద్ధి పనులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది వై.ఎస్ కుటుంబమేనని తెలిపారు. వంశధార ప్రోజెక్ట్, రిమ్స్ విశ్వవిద్యా లయం, అంబేద్కర్ విశ్వవిద్యాలయం, ట్రిపుల్ ఐటి భవనం, ఇలా ఎన్నో వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హాయాంలో జరిగినవేనని అన్నారు. తండ్రికి ఏమాత్రం తీసిపోని తనయుడుగా వై.ఎస్.జగన్ పలాసలో కిడ్నీ రిసెర్చ్ సెంటర్ నిర్మాణం, రూ.700కోట్లుతో శాశ్వత మంచినీటి పథకంవంటి పనులు దాదాపు పూర్తి చేశారు. జూన్‌లో వీటిని ప్రారంభిస్తారని, మూలపేటలో పోర్టుకు శంఖు స్థాపన, వంశధార ఎత్తిపోతల పథకం, బుడగట్ల పాలెం వద్ద ఫిషింగ్ హార్బర్‌కు శంఖుస్థాపన పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రస్తుతం టిడిపి మాజీ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి పోలాకి మండలం, వనితమండలం వద్ద గత ప్రభుత్వం వంతెన నిర్మాణానికి రూ.72కోట్లు మంజూరు చేసి, 50శాతం పనులు పూర్తి చేసిందని చెప్పటం హాస్యాస్పదంగా వుందని, వంతెన నిర్మాణానికి సమర్ధతలేని కాంట్రాక్టర్‌కు అప్పగించటంతో పనులు పడకేశాయన్నారు. అలాగే దాదాపు రూ.50కోట్లతో పూర్తిచేసిన కొమనాపల్లి వంతెన, రూ.25కోట్లతో పూర్తి చేసిన జాతీయ రహదారి నుండి బుడితి జంక్షన్ బ్రిడ్జి రహదారి, నరసన్నపేట టౌన్ రహదారి విస్తరణ రూ.4.50 కోట్లు, రూ.10కోట్లతో పూర్తి చేసిన లుకులాం, కొమనాపల్లి విస్తరణ, రూ.36కోట్లతో పూర్తి చేసిన జర్జంగి నుండి శ్రీముఖలింగం రహదారి ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు భవనాలు, రహదా రుల శాఖ మంత్రిగా ధర్మాన కృష్ణదాస్ వున్నప్పుడే జరిగినవేనని తెలిపారు. అంతేకాకుండా ప్రతీ రెవెన్యూ గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్, డిజిటల్ లైబ్రరీ, నాడు-నేడు పాఠశాలల అభివృద్ధి, అంగన్వాడీ భవనాల నిర్మాణాలతో నిరాటంకంగా అభివృద్ధి పనులు జరుగుతుండటం వైసిపి ప్రభుత్వ చలవేనని కృష్ణదాస్ అన్నారు.

గరిష్ట వేతనం పొందేవిధంగా పనులు చేయండి

డ్వామా పీడీ జీవి చిట్టి రాజు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు పనులకు రావాలని, అదేవిధంగా అందరూ గరిష్ట వేతనం పొందే విధంగా నాణ్యమైన పనులను చేపట్టాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జివి చిట్టి రాజు కోరారు. శుక్రవారం అంపోలు పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పిడి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనదారులు సమయ పాలన పాటించాలని, రెండు పూటలా విధిగా పనులకు వచ్చి కనీసం 6 గంటల సమయం పనులు చేసినట్లయితే గరిష్ట వేతనం గిట్టుబాటు అవుతుందన్నారు. ఉపాధి హామీ పథకం మీ సొంత పథకంలాంటిదని ఈ పథకంలో మీరే యజమాను లని ఆయన పేర్కొన్నారు. జిల్లా వాసులు కష్ట జీవులని, ఈ జిల్లాకు ఉపాధి హామీ పథకం ఒక వరప్రదాయని వంటిదని ఆయన అన్నారు. హాజరు పట్టీలను ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా మాత్రమే పంపించాలని సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు పని ప్రదేశంలో రెండు పూటలు వేతనదారులు పనిచేస్తున్న ఫోటోలను యాప్ ద్వారా అప్లోడ్ చేయాలని సూచించారు. పని ప్రదేశాల్లో కూలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు నీరు, నీడ, ప్రాథమిక వైద్యం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. లేబర్ బడ్జెట్ ప్రకారం ఎస్టిమేషన్లు తయారు చేయాలని కోరారు. కార్యాలయానికి సమస్యల పరిష్కారానికి వచ్చిన వారి పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహ రించాలని సిబ్బందికి సూచించారు. పంచాయతీ మరియు మండల స్థాయిలో అన్ని రకాల రికార్డులను అప్డేట్ చేసి సిద్ధంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ పీ బాలముకుంద బాబు, టెక్నికల్ అసిస్టెంట్లు నాగమణి, రవి, రత్నాకర్, ఇతర ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తపుట్టుగలో మా నమ్మకం నువ్వే జగన్

విశాలాంధ్ర-కవిటి : మండలం లోని కొత్తపుట్టుగ గ్రామంలో శ్రీకాకుళం జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు నర్తు రామారావు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు,మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవ రత్నాలు ప్రతి ఇంటికి అందాయని, నవరత్నాలు తో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రతి ఇంటికి లబ్ది చేకూరిందని తెలియస్తూ ప్రతి ఇంటింటికీ తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పథకాలు ప్రజలు అందరికి అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారులకి సంక్షేమ పథకాలు అందజేసే ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారుల అనుమతితో ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వు జగన్ గోడ స్టికర్స్ ను అతికించారు. సెల్ ఫోన్ స్టికర్స్ అతికించారు. పథకాలు క్యాలెండర్ వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.బి.కె చైర్మన్ దువ్వ కృష్ణారెడ్డి, వాలంటీర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారంతోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి

ఉత్తరాంధ్ర పార్టీ జిల్లా అధ్యక్షులు 'పేడాడ'

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే అది రాజ్యాధికారంతోనే సాధ్యపడుతుందని ఉత్తరాంధ్ర పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పేడాడ జనార్ధన రావు ఒక ప్రకటనలో తెలిపారు. దశాబ్దాల కాలంగా రాయలసీమ తెలంగాణ ప్రాంత పాలకులు ఉండడంతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన చెందారు. ఎన్నో సహజ వనరులు ఉన్నప్ప టికీ వాటిని దోచుకుని వారి ప్రాంతాలకు తరలించాలని పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన ఉత్తరాంధ్ర నా అభివృద్ధి చేయాలి అంటే రాజ్యాధికారం వైపుగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాయలసీమ నేతలు విశాఖలో వారి సొంత ఆస్తులని ఏర్పాటు చేసుకుని పూర్తి వివక్షతకు గురి చేశారని విమర్శించారు. పాలకుల మోస పూరిత విధానాల వల్ల గోదావరి నీళ్లు కూడా రాయలసీమకు తరలిపోతున్న ఏ ఒక్కరూ ప్రశ్నించకపోవడం ఉత్తరాంధ్రకు ద్రోహం చేయడం కాదా అని ప్రశ్నించారు. సుజల స్రవంతి పేరున ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని స్పష్టం చేశారు. నదులు అనుసంధా నం ఒక మోసపూరిత ప్రక్రియనని ఉత్తరాంధ్ర ప్రజలు తెలుసుకోవాలని జనార్దన్ రావు అన్నారు. వైసిపి ప్రభుత్వం కూడా విశాఖ రాజధాని పేరిట ఓటు బ్యాంకు రాజకీయం చేస్తుందని విమర్శించారు. ఉత్తరాంధ్ర వాసులను మోసం చేసేందుకు పార్టీలు చేస్తున్న ప్రచారాన్ని తిప్పుకొట్టేందుకే ఉత్త రాంధ్ర పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. ప్రజాసేవ చేసేందుకు ఐఆర్ఎస్ ఉద్యోగాన్ని విడిచిపెట్టి ఉత్తరాంధ్ర పార్టీ నెలకొల్పిన మెట్ట రామారావు ప్రజలకు కావలసిన అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఉత్తరాంధ్రను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపే చారిత్రక అవసరం నుంచే పుట్టింది ఉత్తరాంధ్ర పార్టీ అని రాజ్యాధి కారంతోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధ్యం అనే నినాదంతో మొదలై, ఈ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్ళడంలోఅనతికాలంలో సఫలీకృతం కాగలిగింది అన్నారు. అలాగే ఉత్తరాంధ్రకు మాత్రమే గాక ఉమ్మడి రాష్ట్రం మొత్తానికి తలమానికంగా విరాజిల్లుతున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటుకు ధారాదత్తం చేస్తున్నా రాజకీయ అవసరాల కోసం రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి మిన్నకుండి పోవడాన్ని కూడా ఉత్తరాంధ్ర పార్టీ తప్పు పడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మౌన ప్రేక్షక పాత్ర వహిస్తుందని అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ఇప్పుడిక ఉత్తరాంధ్ర ప్రజలు అమీతుమీ తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. తమ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడమే గాక వచ్చే ఎన్నికల్లో తమ ఓట్లతోనే గెలిచి అధికారంలోకి రావాలనే అధికార పార్టీ కుట్రలను తిప్పి కొట్టాలనిఆ ప్రకటనలో వివరించారు. ఉత్తరాంధ్ర సర్వతోముఖాభివృద్ధికి అంతా కలిసికట్టుగా సహకరించాలని కోరారు.

దళారీల దోపిడీలో జీడి రైతులు... మద్ధతు ధర కోసం పోరాటం

విశాలాంధ్ర-పలాస : ఉద్దాన జీడి రైతులు దళారీల చేతుల్లో దోపిడికి గురవుతున్నారు. ప్రతి ఏడాది జీడి సీజన్‌లో మద్దతు ధర కోసం పోరాటాలు చేసిన వారికి న్యాయం జరగడం లేదు. శ్రీకాకుళం జిల్లాలో సుమారు 44వేల హెక్టార్లల్లో రైతులు జీడి పంట పండిస్తున్నారు. పండించిన పంటంతా దళారీల చేతుల్లో పోస్తున్నారు. అన్ని వస్తువుల ధరలు పెరిగినా జీడి పిక్కల ధర మాత్రం రోజురోజుకు దిగజారిపోతుందని, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళారీలు వ్యాపారస్తుల కనుసన్నల్లో నిర్ణయించబడే రేటు రైతులకు అర్ధం కాదు. కేవలం అర్ధమయ్యేదల్లా తాము దోపిడికి గురవుతున్నామనే. రైతుల చేతుల్లో జీడి పిక్కలు ఉండేటప్పుడు జీడి పిక్కల ధర అమాంతంగా తగ్గు తుంది. రైతుల చేతులు దాటి వ్యాపారుల చేతుల్లోకి వెళ్లిన వెంటనే పిక్కల ధరలకు రెక్కలు వచ్చేస్తాయి. ఈ ఏడాది పిక్కల ధర బస్తా 8వేల రూపాయలు ఉందని, వ్యాపారులు చెబుతున్నారు. ఎన్నో ఆశలతో అప్పులు చేసి ఒక ఎకరా పంటకు 30వేల రూపాయలు ఖర్చు పెట్టి ఎండనక, వాననకా ఆలుగాలం కష్టించి శ్రమించి పిక్కలు పండిస్తే తీరా వాటి ధర చూసి రైతులు కన్నీరుకారుస్తున్నారు. దశాబ్దాలుగా ఉద్దానం జీడి రైతులు జీడి పిక్కల మద్దతు ధర కోసం అనేక రూపాల్లో పోరాటాలు చేస్తున్నా పాలకులు పట్టించుకోవడంలేదని రైతులు వాపోతున్నారు. తాము పండించిన జీడి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, రైతులు ప్రజాసంఘాలు, వామపక్షాల పార్టీలు అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నా ఫలితం దక్కడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో సుమారు 23 పంటలకు మద్దతు ధర బోర్డులున్నా ఈప్రాంత రైతుల ప్రధాన జీవనాధార మైన జీడి, కొబ్బరి లాంటి పంటలకు ఇంత వరకు అటువంటి బోర్డులు లేకపోవడం ఆందోళన కలిగించే విషయం. దీనిపై ఇంతవరకు అసెంబ్లీల్లో చర్చించిన దఖాలాలు లేవని రైతులు తెలుపు తున్నారు. అనేక పంటలకు రుణాలు బీమా సదుపా యాలుండగా జీడి పంటకు మాత్రం ఎటువంటి రుణాలు, బీమా పథకాలు లేవని, రైతులు పేర్కొంటున్నారు. కృష్ణా, గుంటూరులాంటి జిల్లాల్లో కిలోమీటరుకు ఒక శీతలగిడ్డంగిలు ఉండగా ఈ ప్రాంతంలో ఇప్పటివరకు ఒక్క శీతలగిడ్డంగి ప్రభుత్వం నిర్మించిన దాఖలాలు లేవని, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వ్యాపారస్తులు, దళారీలు కోట్లాది రూపాయలు నిధులను గుమ్మ రించి మార్కెట్‌నంతా తమ గుప్పెట్లో పెట్టుకొని నడిపిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. జనాకర్షణ సంక్షేమ పథకాలతో ప్రజలను మభ్య పెడుతూ వ్యాపారస్తులకు మాత్రం సబ్సిడీల మీద సబ్సిడీలు రుణాలు ప్రకటించడంపై రైతులు తీవ్ర అసంపూర్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జీడి పంటకు మద్దతు ధర ప్రకటించాలని, రైతు భరోసా కేంద్రాల్లో ప్రభుత్వమే జీడి పంటను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

మద్దతు ధరకై జీడి రైతుల సదస్సు : జీడి రైతులు పండించే జీడి పిక్కల బస్తాకు 16వేల రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23వ తేదీన కాశీబుగ్గ లాస్య పంక్షన్ హాలులో జరిగే జీడి రైతుల సదస్సును జయప్రదం చేయాలని జీడి రైతుల సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఉద్దానంలోగల 5 పంచాయతీలైన మామిడిపల్లి, బొడ్డపాడు, మాకన్నపల్లి, నీలావతి, గురుదాసుపురం, రంగోయి, మామిడిమెట్టులతో పాటు గిరిజన గ్రామాలైన లొత్తూరు, హల్దిగాం, చిన్నపలియా, పెద్దపలియా, తుసరాడ, జెన్నాసాయి, గంతారు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు తెప్పల అజయ్‌కుమార్, కుత్తుం వినోద్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం జీడి ధరపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండా జీడి రైతులకు దగా చేస్తుందని అన్నారు. ఈ సదస్సు ద్వారా రైతులు ఐక్యమై మద్దతు ధర సాధన కోసం కదలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయా గ్రామాల్లో లకరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బత్తిన వీరాస్వామి, తెప్పల రాజు, జుత్తు లోకనాథం, ఎస్.కుమార్, ఎస్.పాపారావు, ఎస్.లోక్నో, ఎస్.సురంగిలు పాల్గొన్నారు.

పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలి

- ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్, టిడిపి పరిశీలకులు కోళ్ల అప్పలనాయుడు

విశాలాంధ్ర-కవిటి: క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క కార్యకర్త పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయా లని ఇచ్చాపురం నియోజక వర్గం శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్, టిడిపి పరిశీలకులు కోళ్ల అప్పలనాయుడు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రమైన కవిటి శ్రీ కళ్యాణి ఫంక్షమ్ హాల్ లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అధ్యక్షతన నాలుగు మండలాల, మున్సిపాలిటీ క్లస్టర్,యూనిట్,బూత్ లెవెల్ ఇన్చార్జిలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ టిడిపి పరిశీలకులు కోళ్ల అప్పలనాయుడు తెలుగు దేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేమి కర్మ రాష్ట్రానికి తదితర కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ఇంటికి వెళ్లి అధికార పార్టీ వైఫల్యాలను వివరించి వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపుకు అవకాశంగా మలుచుకోవాలని అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పటిష్టంగా ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో కార్యకర్తలు అధికార పార్టీ వైఫల్యాలను వివరించి ఇదే పంతాను కొనసాగించాలని ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేయాలని సూచించారు.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం

మేఘవరం పంచాయతీ సమస్యలు పరిష్కరించాలి

ముఖ్యమంత్రికి మేఘవరం సర్పంచ్ వినతి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మేఘవరం పంచాయతీకి సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్‌రెడ్డికి, మేఘవరం పంచాయతీ సర్పంచ్ వరిపటి సునీత శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు. మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు శంకుస్థాపనకు వచ్చిన ముఖ్యమంత్రికి సమస్యలు విన్నవించారు. అలాగే పోర్టు నిర్మాణం వలన మా తీరప్రాంత గ్రామాలు అభివృద్ధి జరుగుతాయని, మా ప్రాంతాల ప్రజలు మీకు జీవితాంతం రుణపడి ఉంటారని సర్పంచ్ ముఖ్యమంత్రితో కలిసిన సమయంలో అన్నారు.

రూ.3.18 లక్షలకు వేలంపాట ఖరారు

విశాలాంధ్ర-జలుమూరు : మండలం శ్రీముఖలింగం మార్కెట్ ఆశీలు వసూలు వేలంపాట రూ.3,18,500 లక్షలకు అదే గ్రామానికి చెందిన ఉమాచంద్ర పండా దక్కించుకున్నారని పంచాయతీ అధికారి ఈశ్వరరావు తెలిపారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ టీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ ఆశీలు వసూలు వేలంపాట నిర్వహించామన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో పంచాయతీలో ఆశీలు వసూలు సంబంధించి అన్ని హక్కులు అప్పగించామన్నారు.

విధి రాసిన రెండు హృదయాల కథ 'రాధకు నీవేరా ప్రాణం'

విశాలాంధ్ర-శ్రీకాకుళం : తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచడంలో తిరుగులేని ఛానల్ జీ తెలుగు. వినోదంతోపాటు ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్ తో ఆకట్టుకుంటున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్తో మీ ముందుకు రాబోతోందనీ ఆ ఛానల్ ప్రతినిధి చెప్పారు. ప్రేక్షకులకు అసలైన వినోదాన్ని అందించడంలో ముందుండే జీ తెలుగు సరికొత్త కథనాలు, ఆలోచింపజేసే ఇతివృత్తాలతో ఆసక్తికర మలుపులతో సాగే సీరియల్స్ ను అందిస్తూ అలరిస్తోందన్నారు. జీ తెలుగు మరో కథతో మీ ముందుకు రానుందనీ, రెండు విభిన్న హృదయాల మధ్య సాగే సరికొత్త ప్రేమకథాంశంతో రూపొందుతున్న 'రాధకు నీవేరా ప్రాణం' సీరియల్ ఈ నెల 24 న ప్రారంభం అవుతుందన్నారు. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం అవుతుందన్నారు. జీ తెలుగులో ప్రారంభం కానున్న 'రాధకు నీవేరా ప్రాణం' తెలుగు ప్రేక్షకులకు ఓసరికొత్త అనుభూతిని పంచబోతోందనీ చెప్పారు.

రాణా కూడలిలో చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-జలుమూరు : మండలంలోని రాణా కూడలిలో చలివేంద్రంను రంజిత్ కుమార్ తూర్పుకాపు డైరెక్టర్ లుకలాపు ప్రారంభించారు. ఈయన నేచర్ సేవ్ సొసైటీ సంఘమునకు అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. రంజిత్ కుమార్ మాట్లాడుతూ వేసవి ఎండ తీవ్రతదృష్ట్యా ప్రయాణీకులు, పాదచారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ, మంచినీరు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ శాంతారావు, ఎన్ని శ్రీధర్, చల్లవానిపేట కోఆపరేటివ్ డైరెక్టర్ సత్యం, రమణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

27న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పోలాకి : ఈ నెల 27న పోలాకి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు పరిషత్ అధికారి ఎమ్. ఈశ్వరరావు తెలిపారు. 25న జరగవలసిన సమావేశం అనివార్య కారణాలు వలన వాయిదా పడినట్లు తెలిపారు. కావున 27న జరుగనున్న సమావేశం నకు ప్రదేశక సభ్యులు సర్పంచ్‌లు హాజరు కావాలని కోరారు. అలాగే పరిషత్ పరిధిలో ఉన్న అధికారులు విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

నాయుడు రాజశేఖర్ ఫౌండేషన్ వస్త్రాలు పంపిణీ

విశాలాంధ్ర-జలుమూరు : దక్షిణ కాశీగా పేరుందిన శ్రీ ముఖలింగేశ్వర క్షేత్రంలో శుక్రవారం సమాజ సేవ నిమిత్తం "నాయుడు గారి ఫౌండేషన్" ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా వికలాంగులకు, పలువురు అభాగ్యులకు, మహిళలకు స్వర్గీయ నాయుడు తవిటీ నాయుడు జ్ఞాపకార్థం వస్త్రాలు, పండ్లు పంపిణీ పంపిణీ చేసినట్లు నాయుడు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాయుడు రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు శైలజ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

విశాలాంధ్ర-ఎచ్చర్ల : మండలంలోని ధర్మవరం ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా సినిమా పాటలకు స్టెప్పులు వేశారు. శాస్త్రీయ నృత్యాలతో పలువురు బాలికలు అలరించారు. విద్యార్థులు పాడిన వినసంపైన పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంఎస్ శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు బి .కళ్యాణి, యూఎస్ ప్రసాద్ పాల్గొన్నారు. ఇటీవల స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయురాలు ఆర్ ఉషారాణిని సత్కరించారు.

ఎచ్చెర్లలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఎచ్చర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ -7 నిర్వహిస్తున్న శిబిరంలో భాగంగా ఎచ్చెర్లలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో త్రినేత్ర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి (శ్రీకాకుళం) వైద్యురాలు డాక్టర్ బి అనూష కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. గ్రామంలో పారిశుధ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సంప్రదాయాలు, నైతిక విలువలు పై వర్సిటీ సోషల్ వర్క్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.వనజ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ సి హెచ్ ఎ.రాజేంద్రప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం అనురాధ, పిఓ పి.భవాని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పౌర సేవల దినోత్సవ వేడుకలు : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : పరిపాలనా యంత్రాంగానికి ప్రధాన ఆయువు పట్టు సివిల్ సర్వెంట్లు అని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని వివిధ పబ్లిక్ సర్వీస్ విభాగాలలో నిమగ్నమై ఉన్న అధికారుల పనిని గుర్తించేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 21 వ తేదీన ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పౌర సేవకులు దేశం యొక్క పరిపాలనా యంత్రాంగాన్ని సమిష్టిగా, పౌరులకు సేవ చేయాలనే అంకితభావంతో నడపాలని కూడా ఈ రోజు ప్రధాన అంశమన్నారు. మనకు తెలిసినట్లుగా సివిల్ సర్వీస్ అనేది దేశ ప్రభుత్వం యొక్క ప్రజా పరిపాలనకు బాధ్యత వహించే సేవలు అన్నారు. పలు సంస్కృతి సాంప్రదాయలతో కలిసి ఉన్నది మన భారతదేశం అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసినప్పుడు, పెన్షన్ మంజూరు, రైతుకు పంట పరిహారం, ఇళ్ల మంజూరు వంటివి చేయడం ద్వారా సివిల్ సర్వీస్ కి సంతృప్తి కల్పిస్తుందన్నారు. మంచి నమ్మకంతో సివిల్ సర్వీస్ కి వెళితే విజయం సాధించగలమన్నారు. 16వ నేషనల్ సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా సభ్యులచే జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ మాట్లాడుతూ దేశ సమగ్రతకి సివిల్ సర్వీస్ ఒక స్టీల్ ఫ్రేమ్ అని రవీంద్రనాథ్ ఠాగూర్ అభివర్ణించారన్నారు. స్వతంత్రం వచ్చిన తరువాత మనం ప్రజాస్వామ్యంతో ముందుకు పోవడం జరుగుతుందన్నారు. తద్వారా అన్ని రంగాలల్లో అభివృద్ధి సాధించవచ్చన్నారు. ప్రపంచంలో భరత్ అగ్రగామి దేశంగా నిలవటానికి కారణం సివిల్ సర్వీస్ అధికారులే కారణమన్నారు . సివిల్ సర్వీస్ అధికారులు అధికారులతో మమేకమై ముందుకు సాగడం ద్వారా దేశం అభివృద్ధి పదంలో ముందుకు సాగుతుందన్నారు. కోవిడ్ మొదటి దశలో తను శ్రీకాకుళంలో ట్రైని జాయింట్ కలెక్టర్ గా చేరడం జరిగిందని జిల్లా కలెక్టర్ తనకి కోవిడ్ భాధ్యతలు అప్పగించారని అప్పుడు నిర్వహించిన విధులు మంచి సంతృప్తి కల్పించిందన్నారు. ఐ.ఎ.ఎస్ 1997 బ్యాచికి సంబంధించిన ఆర్. అప్పారావు మాట్లాడుతూ తన సర్వీస్ లో పలు భాధ్యతలు నిర్వహించడం జరిగిందని. అందులో తిరుమల తిరుపతి దేవస్థానంలో నాలుగు సంవత్సరాలు విధులు నిర్వహించడం చాలా ఆనందాన్ని, సంతృప్తిని ఇచ్చిందన్నారు. నా ప్రతి విజయం వెనుక నా భార్యా ప్రోత్సాహం ఉందన్నారు. జిల్లా ఇంచార్జి సూపరెంటెన్డెంట్ అఫ్ పోలీస్ మణికంఠ మాట్లాడుతూ సివిల్ సర్వీస్ సాధించడానికి చేసిన ప్రయత్నాలు వివరించారు. తన గోల్ కు ఇన్స్పిరేషన్ కల్పించిన పలు అంశాలు తెలిపారు. మనం చేసే పని ప్రతిఒక్కరికి మేలుకలిగేదిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అటవీ శాఖాధికారి నిషాకుమారి, జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ లాఠకర్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, ఇంచార్జి సూపరెంటెన్డెంట్ అఫ్ పోలీస్ మణికంఠ, జిల్లా అటవీ శాఖాధికారి నిషాకుమారి, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, పదవీ విరమణ పొందిన ఐ.ఎ.ఎస్ అధికారి రుంకు అప్పారావులకు పుష్ప గుచ్చాలు అందించి దుషాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అందరు రెవెన్యూ, జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ లాఠకర్ కి పుష్పగుచ్చాలు అందించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరీ, రెవెన్యూ డివిజినల్ అధికారి బోడేపల్లి శాంతి వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పలాసలో సెల్ఫీ ఛాలెంజ్‌లు

మంత్రి డా.సీదిరికి గౌతు శిరీషా కౌంటర్

విశాలాంధ్ర-పలాస : పలాస నియోజకవర్గంలో సెల్ఫీ చాలెంజ్‌లు మొదలయ్యాయి. తెలుగుదేశం పాలనలో నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, వైసీపీ నాలుగేళ్ల పాలనలో కోట్లాది రూపాయలు అభివృద్ధి పనులు చేపట్టామని, అందులో భాగంగా పలాసలో 50కోట్ల రూపాయల తో కిడ్నీ పరిశోధన కేంద్రంతో పాటు 200 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టి ప్రారంభానికి సిద్దంగా ఉందని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు టీడీపీకి సెల్ఫీ చాలెంజ్ విసరగా అందుకు పలాస నియోజకవర్గ టీడీపీ నాయకు రాలు గౌతు శిరీషా శుక్రవారం కోసంగిపురం వద్ద టీడీపీ హయాంలో నిర్మించి అసంపూర్తిగా వదిలేసిన టిడ్కో కాలనీ వద్ద సెల్ఫీ తీసి వైసీపీకి కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సారధ్యంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పలాసలో అభివృద్ధి చేశానంటూ సెల్ఫీ చాలెంట్ విసిరారని, టీడీపీ హయాంలో శివాజీ నాయకత్వంలో పలాసలో 2090 హుదూద్, టిడ్కో ఇళ్లను నిర్మించారని గుర్తు చేశారు. దీనిని కాచనే ధైర్యం ఎవరికైనా ఉందా అని ప్రశ్నించారు. రంగులేసిన భవనం ఎదుట సెల్ఫీ తీసుకొని మంత్రి డాక్టర్ సీదిరి చాలెంజ్ విసరడం సిగ్గుచేటని అన్నారు. ఎన్నికలలోపు భవనం పూర్తి చేయగలవా అని సవాల్ విసిరారు. 3 కోట్ల పనులతో మొదలైన కె.టి రోడ్డు నిర్మాణం మూడేళ్ల క్రితం ప్రారంభించి రెండు నెలల్లో పూర్తి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చి ఇంత వరకు పూర్తి చేయలేదని దుయ్యబట్టారు. మంత్రి డాక్టర్ సీదిరి మాటలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని అన్నారు. తన తండ్రి మాజీ ఎమ్మెల్యే శివాజీ హయాంలో పలాసకు ఉద్దానానికి మందసకు చేసే అభివృద్ధి పనులను సాక్ష్యాదారా లతో తీసుకొస్తానని సవాల్ విసిరారు. కొండలు, గుంటలు చెరువుల కబ్జాలు తప్పా పలాసకు పనికి వచ్చేది ఏం చేశారని ఆమె ప్రశ్నించారు. జాతీయ రహదారి ప్రక్కన కోట్లాది రూపాయలు విలువ చేసే ఇళ్లలు పేదల కోసం టీడీపీ పాలనలో నిర్మిస్తే దానిని పూర్తి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు.

మార్గదర్శిపై సీఎం జగన్మోహన్‌రెడ్డి కుట్ర

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: మార్గదర్శిపై సీఎం జగన్మోహన్ రెడ్డి కక్ష కట్టారని, ఎన్ని కుట్రలు పన్నినా మార్గదర్శిని ఈనాడు ఫిలిం సిటీని ఏమీ చేయలేరని టిడిపి యువ నాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఏడు రోడ్ల కూడలిలో సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి కృషి, పట్టుదలతో రామోజీరావు పైకి ఎదిగారని ఆయన జీవిత చరిత్ర నవతరానికి ఆదర్శమని తెలిపారు. రామోజీరావు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించి పెట్టుబడిదారులు, ఖాతా దారుల్లో నమ్మకం ఏర్పరచుకున్నారని చెప్పారు. రామోజీరావుపై తప్పుడు కేసులు పెట్టి హింసించా లని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నా రని అన్నారు. మార్గదర్శిని ఆర్థికంగా దెబ్బతీయడం, యాజ మాన్యం, మేనేజ్మెంట్, సిబ్బందిని బెదిరించడం, చందాదారులకు ఆందోళన గురించి చేయడమేనని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రాథమిక హక్కులు ప్రమాదంలో పడిందన్నారు. ఉండవెల్లి అరుణ్‌కుమార్‌ను పావుగా వాడుకుంటున్నారని చెప్పారు. ఈ దుర్మార్గాన్ని ప్రజల సైతం ఖండిస్తున్నారని పట్టణాలకు పరిమిత మైన పత్రికరంగానే పల్లెఈ దుర్మార్గాన్ని ప్రజల సైతం ఖండిస్తున్నారని, పట్టణాలకు పరిమితమైన పత్రికరంగాన్ని పల్లెల్లో ఇంటికి వెళ్లేలా పత్రిక చదివేలా చేసిన ఘనత రామోజీరావుకి దక్కుతుంద న్నారు. ఈనాడులో వాస్తవాలు రాస్తున్నందుకే జగన్మోహన్‌రెడ్డి పగ పెంచుకుంటున్నారని చెప్పారు. చంద్రబాబునాయుడు, కిరణ్‌కుమార్‌రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే తప్పు జరిగితే ఈనాడు పత్రిక ఎత్తి చూపిందన్నారు. ఇకనైనా సీఎం జగన్మోహన్‌రెడ్డి కక్షపూరిత రాజకీయాలు మానుకొని ప్రజా సంక్షేమ పాలనపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా గొండు శంకర్ హితవు పలికారు. 60 సంవత్సరా లుగా ఖాతాదారుల నమ్మకాన్ని మార్గదర్శి చూరగొందన్నారు. 3 లక్షలకు పైగా ఖాతాదారులు, 4500 మంది ఉద్యోగులు, 16,000 మంది ఏజెంట్లు ఉన్న గొప్ప సంస్థ మార్గదర్శని అన్నారు. ఒక్క ఖాతాదారు ఫిర్యాదు చేయకపోయినా దర్యాప్తు పేరుతో బెదిరించడం తగదు అన్నారు. వైసిపి నాయకులు వాట్సాప్ మెసేజ్ ల ద్వారా మార్గదర్శి ఈనాడు పై విషం చిమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పేదవాడి కడుపు నింపేదే అన్నా క్యాంటీన్లు

- చంద్రబాబు మానసపుత్రిక అన్నా క్యాంటీన్
- మరలా చంద్రబాబు సీఎం అయితే క్యాంటీన్లు పునరుద్ధిస్తారు
- టీడీపీ యువనాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : పేదవాడి కడుపు నింపేదే అన్నాక్యాంటీన్లని, పేరు మార్చి అయినా అన్నా క్యాంటీన్లను ఏర్పాటుచేయాలని టీడీపీ యువనాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. నగరంలోని ఏడురోడ్ల కూడలిలో శుక్రవారం అన్నాక్యాంటీన్ నిర్వహించి 250 మందికి భోజనాలను అందజేశారు. ఈ సందర్భంగా గొండు శంకర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మానసపుత్రిక అన్నా క్యాంటీన్లని, చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని ఐదు ప్రాంతాల్లో అన్నాక్యాంటీన్లను నిర్వహించామని తెలిపారు. ఈ ఐదు ప్రాంతాల్లో పేదలు, కార్మికులు భోజనాలు చేయడం ద్వారా ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతమైందన్నారు. దీంతో నగర పేదలకు అన్నా క్యాంటీన్ల అవసరం ఎంతో ఉందని తనకు ఆవేదన గురి చేసందని చెప్పారు. పేదల కడుపు నింపేందుకు శుక్రవారం నగరంలోని ఏడురోడ్ల కూడలిలో అన్నాక్యాంటీన్ ప్రారంభించినట్టు తెలిపారు. మరో 14 నెలల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో తిరిగి అన్నా క్యాంటీన్లు పునరుద్ధరిస్తారన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు అన్న క్యాంటీన్‌లను ఏర్పాటు చేశారని, దాని వలన ఉదయం పనులకొచ్చిన ఎంతో మంది కార్మికులు రూ. 5లకే భోజనం చేసి, వారి సంపాదనను పిల్లల చదువులకు, కుటుంబ పోషణకు వాడుకునేవార న్నారు. పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లు ముఖ్యమంత్రి జగన్ మూసివేశా రని అన్నారు. దీనిపై అసెంబ్లీలో చంద్రబాబు పేదలకు ఉపయోగపడే అన్న క్యాంటీన్లను పేరు మార్చుకుని అయినా కొనసాగించాలని డిమాండ్ చేశారని తెలిపారు. పేదల కోసం టీడీపీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలకు వైసీపీ ప్రభుత్వం తూట్లు పొడిచి పేదల కడుపు కొట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. రిక్షా కార్మికులు, కూలీలు, సామాన్య, మధ్యతరగతి ప్రజలు రూ.5తో ఒక పూట తమ కడుపు నింపుకునే వారని చెప్పారు. అటువంటి పథకాన్ని పేదలకు దూరం చేసిన దుర్మార్గ ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి అని విమర్శించారు. కట్టడాలను కూల్చివేయడం, పేదల పొట్టకొట్టడమే ఈ ముఖ్యమంత్రికి తెలిసిన పాలన అని చెప్పారు. మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మి రాజ్యం, గార మండల పార్టీ అధ్యక్షులు గోండు వెంకట రమణ మూర్తి , టిఎన్టియుసీ నియోజకవర్గం ప్రెసిడెంట్ దొండపటి నవీన్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్ల నాగేంద్ర యాదవ్, సానివాడ సర్పంచ్ రుప్ప రమణ, పేట పద్మ, ముద్దాడ గున్నయ్య, మైలపిల్లి నరసింహమూర్తి, ఇంటి శంకర్, మాజీ కౌన్సిలర్ శ్రీ పంద్రంకి శంకర్, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గం ప్రెసిడెంట్ రెడ్డి శంకర్, ఉత్తరాంధ్ర కళ్యాణ్ రామ్, టౌన్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుర్రి మధు, దేవళ్ల విస్సు, టీడీపి రాష్ట్ర శ్రీశయన సాధికారిక కమిటీ డైరెక్టర్ చితనిప్పుల రాజేంద్ర, భాషా షరీఫ్, రఫీ, నిజాం, ఎస్సీ సెల్ యూత్ సెక్రెటరీ హేమ సుందర్, ఎన్టీ ప్రసాద్, రావుల గాంధీ, వారధి సూర్య నారాయణ రావు, మండల హరి, లుకాలాపు నాగరాజు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలియజేసినా పరిష్కారం అంతంతే...!

విశాలాంధ్ర -మెళియాపుట్టి: గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ ప్రజా సమస్యలపై సంబంధిత శాఖధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేసున్నప్పటికీ వాటి పరిష్కారానికి సంబంధించి చేసే చర్యలు కంటిచూపు చర్యగానే మిగులుతున్నాయి తప్ప ఎటువంటి ప్రగతి కనిపించడం లేదని, ఇది నాఒక్కడి సమస్య కాదని మండలంలో ప్రతి పంచాయతీలో ఇదే పరిస్థితి కొనసాగుతుందని దీనబందపురం ఎంపీటీసీ ప్రతినిధి నక్క బాబురావు మండల సర్వసభ్య సమావేశం దృష్టికి తీసుకుని వచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నాడు ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రజాప్రతినిధులుగా ఉన్న తమను గౌరవించరు సరే కదా, గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారానికి చేసే పనులకు సంబంధించి బిల్లులు సైతం చెల్లింపులు జరిగే దాఖలు అంతంత మాత్రమేనని సభ్యులు సభ దృష్టికి తీసుకుని అసహనం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు. దీని పై ఎంపిడిఓ చంద్రకుమారి స్పందిస్తూ గ్రామాలలో కార్యక్రమాలు చేపట్టేటప్పుడు ఆయా సర్పంచ్ ఎంపీటీసీ తెలియజేసి కార్యక్రమాలు నిర్వహించాలని పలుమార్లు పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశామన్నారు. గొకర్ణపురం సర్పంచ్ రవికుమార్ తమ పంచాయతీలో గల క్షేత్ర సహాయకుడు తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఉపాధి పనులను చేపడుతున్నారని, పంచాయతీ తీర్మానం లేకుండా సుమారు రెండు ఎకరాలకు పైబడి స్వంత పొలంలో వేతనందారులతో పని చేపించుకున్నారని, తనను తొలగించాలని పలువురు వేతనదారులు సంతకాలతో కూడిన లేఖను అందించారని, ఆ క్షేత్ర సహాయకుడి పై చర్యలు తీసుకోవాలని ఏపిఓ రవి దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో ఏపిఓ పరిశీలిస్తామన్నారు. వివిధ శాఖలపై మండల సమావేశంలో పద్దులపై చర్చించారు. మూడు నెలలకు ఒకసారి జరిగే ఈ మండల సమావేశానికి పలువురు ప్రాదేశిక సభ్యులు, అధికారులు గైర్హాజరు అవడం గమనార్హం. మండల సమావేశ కార్యక్రమంలో ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ, ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్, జెడ్పీటీసీ గూడ ఎండయ్య, తహశీల్దారు సరోజిని, ఎంపీడీవో చంద్రకుమారి, వివిధ శాఖధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, సిబ్బంది తదితరులున్నారు.

కళ్యాణమండలం, పార్టీ కార్యాలయంకు స్థలం మంజూరు చేయాలి

ముఖ్యమంత్రిని కోరిన హేమసుందరరాజు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండల కేంద్రంలో వైఎస్సార్ కళ్యాణ మండలంతో పాటు వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయం కోసం ప్రభుత్వ స్థలం మంజూరు చేయాలని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మూలపేట పోర్టు నిర్మాణం కోసం శంకుస్థాపన కోసం వచ్చిన ముఖ్యమంత్రికి ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాసాహెబ్‌పేట పంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే మండలంలో చాలా పంచాయతీలలో మౌళిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోటబొమ్మాళిలో ఉన్న అన్ని పంచాయతీలకు నిధులు పంజూరు చేసి మౌళిక సదుపాయాల కల్పనకు సహకరించాలని ఆయన ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు.

అభివృద్ధి, సంక్షేమం దేశానికే ఆదర్శం

ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస : నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మౌలిక వసతుల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శుక్రవారం ఆమదాలవలస మండలం కొరపాం సచివాలయం పరిధిలో జీకే వలస మరియు కర్నెన పేట గ్రామలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమన్ని వైయస్సార్ పార్టీ కేడర్ మరియు అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ఈ నాలుగు సంవత్సరాలలో అందిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోను సర్వమత గ్రంథాలుగా భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన పట్ల ప్రజల్లో విశ్వసనీయత చెక్కు చెదర లేదని శాసనసభాపతి అన్నారు. వృద్ధులకు పింఛన్లు, పేదలకు రేషన్ మొదలుకుని అన్ని సంక్షేమ ఫలాలను ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన ఏకైక సీఎం జగన్ అని పునరుద్ఘాటించారు. కుల, మత, ప్రాంతీయ విభేదాలకు తావులేకుండా అవినీతి రహిత పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సంక్షేమాన్ని అందించటమే సీఎం ప్రధాన కర్తవ్యంగా భావిస్తు న్నారన్నారు. ప్రజల్లో తన స్థానాన్ని మరింత పదిల పరుచుకొని ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా ఎంతో నిబ్బరంగా పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చినమాట ప్రకారం నవరత్నాల పథకాలు అమలుపరుస్తూ ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, వైస్ ఎంపీపీ సోమరాజు జగన్నాథం, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మండల సచివాలయం కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్, స్థానిక నాయకులు బగ్గు కుమార్ స్వామి, అల్లు గోవిందరావు, నక్క శ్రీనివాసరావు, భూపతి సాయికుమార్, వై బాబ్జి, వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీ, నాయకులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్ విజయోత్సవ సమావేశం

విశాలాంధ్ర-కవిటీ : మా నమ్మకం నువ్వే జగన్ విజయోత్సవ సమావేశాన్ని వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాదరావు ఆధ్వర్యంలో వైయస్సార్సీపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే ప్రయా సాయిరాజ్ ముఖ్యఅతిథిగా జగతి గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. వైఎస్ఆర్సిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని జగతి పంచాయతీ పరిధిలో విజయవంతంగా పూర్తి చేసి విజయోత్సవ సమావేశాన్ని గృహ సారథులు గ్రామ వాలంటీర్లతో నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ సిపి సమన్వయకర్త సాయిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించి ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని తీర్చడంలో సఫలీకృతం అయినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.జగతి గ్రామాన్ని ప్రతి ఒక్క పంచాయతీ సర్పంచ్ ఆదర్శంగా తీసుకొని మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తయ్యేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్,పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజ్ సాహూ, వైస్ ఎంపీపీ కర్రి గోపయ్య,బెజ్జిపుట్టుగ సర్పంచ్ ఎస్వీ నారాయణస్వామి, జల్లు యుగంధర్, వైయస్సార్సీపి నాయకులు,కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యవస్థాపక దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పలాస : మండలం బొడ్డపాడు అమరవీరుల స్మారక మందిరం వద్ద శనివారం ఉదయం 10 గంటలకు జరగబోయే సిపిఐ ఎం.ఎల్ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు మద్దిల మల్లేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ దేశంలో పార్టీ ఏర్పడి 54 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, ప్రజా సమస్యలపై పల్లె పల్లెకు విస్తరించిందని అన్నారు. బిహార్ లాంటి రాష్ట్రాల్లో పార్టీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలను గెలుచుకొని ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రధాని మంత్రి నరేంద్ర మోడి మతతత్వ ఫాసిజంకు వ్యతిరేకించడంలో పార్టీ ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు. స్వతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళ గడిచినా దేశంలో అసమానతలు పెరుగుతున్న సమయంలో పోరాటాలు విస్తృతం చేసేందుకు యువతీయువకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కుత్తుం దుశ్యంత్, వి.అప్పారావు, శ్రీను, వి.కామేశ్వరరావు, యుగంధర్, బైనపల్లి చంద్రరావులు పాల్గొన్నారు.

ఘనంగా వైస్ ఎంపీపీ నేతాజీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కవిటి : వైస్ ఎంపీపీ పూడి నేతాజీ జన్మదిన వేడుకలు జగతి వైఎస్ఆర్ సీపీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ అభిమానులు ఏర్పాటుచేసిన కేక్‌ను మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్‌తో పాటు గ్రామస్తులు, అభిమానులు, నాయకులు సమక్షంలో పూడి నేతాజీ కేకును కట్ చేశారు. ఈ మేరకు నేతాజీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాదరావు, పిఎసిఎస్ చైర్మన్ దేవరాజ్ సాహు, వైస్ ఎంపీపీ కర్రీ గోపయ్య, బెజ్జిపుట్టుగ సర్పంచ్ ఎస్వీ నారాయణస్వామి, గ్రామస్తులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల విత్తన కిట్స్ సిద్ధం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : మండలం ప్రకృతి వ్యవసాయ విభాగం కార్యాలయంలో ప్రాజెక్ట్ మేనేజర్ రేవతి ఆధ్వర్యంలో సిబ్బంది నవధాన్యాల విత్తనాల కిట్స్‌ను సిద్ధం చేశారు. రేవతి మాట్లాడుతూ విత్తన కిట్స్‌నీ శ్రీకాకుళం డివిజన్లో ఉన్న రైతులందరికీ క్షేత్రస్థాయిలో మా సిబ్బంది అందజేస్తారని, అదేవిధంగా ఈ నవధాన్య విత్తనాలను నేలలో వేసుకోవడం వలన నేలలోని సేంద్రియ కర్బనం పెరిగి నేల సారవంతంగా మారుతుందన్నారు. అలాగే జీవవైవిధ్యం పెరిగి తద్వారా పంటలు దిగుబడి పెరుగుతుందని అన్నారు. అలాగే ఈ ఖరీఫ్ సీజన్ కి గ్రామాల్లో ఉన్న పూర్తి విస్తీర్ణంలో ఈ నవధాన్య సాగును చేసేలా ప్రణాళికలు చేసుకున్నామని ఆ విధంగా నవధాన్య సాగును రైతులకు వివరించి విస్తృతంగా తీసుకెళ్తున్నామని వివరించారు. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరయ్యారు.

భూమిని గౌరవించటం అందరి బాధ్యత

విశాలాంధ్ర-నరసన్నపేట : మన భూమిని గౌరవించటం అందరి బాధ్యతని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత అన్నారు. శుక్రవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రపంచ భూమి దినోత్సవం డిపార్ట్మెంట్ అఫ్ బోటనీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్, డా.లత మాట్లాడుతూ భూమి మీద మానవుల వలన కలుగుతున్న కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్, అడవులను రక్షించవల్సిన అవసరం గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఎం.శాంతిహేమ్, డా.జి.రవికుమార్, డా.పి.అన్నాజీ రావు, ఎస్.పరమేశ్వరరావు, ఏ.పవిత్ర, కె.రేయమ్మ, పి.ఢిల్లీశ్వరరావు, ఏ.పల్లవి, ఎం.హారిక, పి.త్రినాథ రావు, పిసిహెచ్.వేంకటేశ్వరరావు, శ్రీవిద్య, విద్యార్థులు పాల్గొన్నారు.